Publication - Andhra Jyothi

Date 01/12/2013
Page No 02






బ్రోచర్ ఆవిష్కరిస్తున్న గవర్నర్‌లు హంసరాజ్ భరద్వాజ్, కొణిజేటి రోశయ్య

# అనునిత వైద్య కేంద్రానికి శ్రీకారం

ఆంధ్రజ్యోతి, బెంగళూరు

నగరంలో ఎన్నో విధాల సేవలు అందిస్తున్న కడబం పునరావాస సంస్థ ఆధ్వర్యంలో మద్యం, డ్రగ్స్ బానిసలకు సరైన రీతిలో వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన అనునిత వైద్య కేంద్రాన్ని కర్ణాటక గవర్నర్ హంసరాజ్ భరద్వాజ్, తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్యలు లాంఛనంగా ప్రారంభించారు. శనివారం కనకపురం రోడ్డులోని కడబం పునరావాస సంస్థ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా గవర్నర్ సతీమణి ప్రభల్లా భరద్వాజ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి యుటీ ఖాదర్‌తో పాటు ప్రముఖ డాక్టర్‌లు స్వామినాథ్. ఏ. లతా హేమచంద్, నిమ్హాన్స్ డైరెక్టర్ సతీష్ చంద్ర, కడబం ఛైర్మన్ రమేష్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా గవర్నర్‌లు మాట్లాడుతూ ఏటా ఎంతో మంది మద్యం, డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని వారిలో మార్పులు తెచ్చేందుకు అనునిత వైద్య కేంద్రాన్ని 'కడబం' సంస్థ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. మరిన్ని అనునిత కేంద్రాలను ఆరంభించి పెద్దసంఖ్యలో మద్యానికి బానిసలుగా మారిన వారిలో మార్పు తీసుకురావాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం అనునిత నిరంతరం పనిచేస్తుందన్నారు. ఇదే వేదికపై గవర్నర్‌లతో పాటు మంత్రి ఖాదర్ తదితరులకు ఘనంగా సత్కరించారు.